RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | సంపుటి : 11 | సంచిక : 368 | పేజీలు : 4 | వెల: రూ : 2 | మంగళవారం , 28- మే 2024

# హైదరాబాద్ లో భారీ కార్నివల్, క్రాకెర్స్ షో

## తెలంగాణ రాష్ట్ర గీతం ఆవిష్కరణ



వాస్తవ

తెలంగాణ న్యూస్ :జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియజేశారు. జూన్ 2 వ తేదీన ఉదయం గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర

సాధన

అమరులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పించిన అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై నేడు డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో సి.ఎస్ శాంతి కుమారి సమీక్ష సమావేశం నిర్వహించారు. డీజీపీ రవీ గుప్తా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, శైలజా రామయ్యర్, శ్రీనివాస రాజు, జీ.ఏ.డీ కార్యదర్శి రఘునందన్ రావు తదితర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, పరేడ్ గ్రౌండ్ లో ఉదయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించడంతో పాటు, సందేశం ఉంటుందని తెలిపారు.సాయంత్రం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ట్యాంక్ బండ్ పై రాష్ట్రంలోని అన్ని కళారూపాలతో పెద్ద ఎత్తున కార్నివాల్ నిర్వహించనున్నట్టు తెలిపారు. దీనితో పాటు, శిక్షణ పొందుతున్న 5000 మంది పోలీస్ అధికారులు బ్యాండ్ తో ఈ ప్రదర్శనలో పాల్గొంటారని అన్నారు. ట్యాంక్ బండ్ పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేసి హస్త కళలు, చేనేత, స్వయం సహాయక బృందాల చే తయారు చేసిన పలు వస్తువుల లతో పాటు నగరంలోని పేరొందిన హోటళ్ళచే ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే నగరపౌరులతో వచ్చే పిల్లలకు పలు క్రీడలతో కూడిన వినోద శాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ట్యాంక్ బండ్ పై పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగ కుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం ఆకర్షణీయ-మైన బాణసంచా ప్రదర్శన తోపాటు లేజర్ షో ఏర్పాటుచేశామని శాంతి కుమారి వివరించారు. రాష్ట్ర అవతరణ సందర్బంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ డీజీలు సంజయ్ కుమార్ జైన్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, నగర పోలీస్ అడిషనల కమీషనర్ , సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు, ఎన్.పీ.డీ.సి.ఎల్ ఎండీ ముష్రాఫ్, హెచ్ ఎండీఏ అడిషనల్ కమీషనర్ ఆమ్రపాలి కాటా తదితర అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కేసులో సెలబ్రిటీలున్నా ఉపేక్షించొద్దు: సీఎం రేవంత్ రెడ్డి



వాస్తవ తెలంగాణ న్యూస్ : అధికారంలోకి వచ్చినప్పటి నుంచే డ్రగ్స్ నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. మరోసారి ఇదే అంశంపై కీలక సమీక్ష నిర్వహించారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో ఆదర్శంగా ఉండే విధంగా పని చేయాలని తెలిపారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన సీఎం రేవంత్.. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై నార్కోటిక్స్ డ్రగ్స్ అధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వాడకంపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశంలో అధికారులు మరింత చురుగ్గా పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. డ్రగ్స్ సరఫరాపై నిఘా మరింత పెంచాలని సూచన డ్రగ్స్‌కు సంబంధించిన కేసులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని సీఎం రేవంత్ అధికారులకు స్పష్టం చేశారు. అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోకి డ్రగ్స్ సరఫరాపై నిఘా పెట్టాలని.. ఇందుకోసం సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి, డ్రగ్స్ సరఫరా చైన్‌ను బ్రేక్ చేయాలని, ఎవరైనా వాటిని సరఫరా చేయాలంటేనే భయపడేలా చర్యలు తీసుకోవాలన్నారు.యాంటీ డ్రగ్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచనడ్రగ్స్ కేసులో సెలబ్రిటీలు ఉన్నా, ఎంత పెద్దవారు ఉన్నా ఉపేక్షించొద్దని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. అవసరమైతే యాంటీ డ్రగ్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం సమర్థవంతంగా పని చేసేవారిని ప్రోత్సహించాలని సూచించారు. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపేందుకు అవసరమైన వనరులను సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. డ్రగ్స్ అనే పదం వింటేనే భయపడేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకోసం అధికారులు ప్రత్యేక కార్యాచరణను రూపొందించుకుని ముందుకు సాగాలని సూచించారు.కోడ్ ముగిసిన తర్వాత ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడిఇక హైదరాబాద్‌లో పరిస్థితులపై అధికారులతో చర్చించారు సీఎం రేవంత్. 365 రోజులు పనిచేసేలా వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. జూన్4లోగా పూర్తి ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. నాలాల పూడికతీతలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కోడ్ ముగిసిన తర్వాత ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు. వరద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతీస్తే సహించేది లేదని.. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని హెచ్చరించారు.

## దూసుకొస్తోన్న రెమాల్ తుఫాన్..



బంగాళాఖాతంలో రెమాల్ తుఫాన్ దూసుకొస్తోంది. ఇప్పటికే.. తీవ్ర తుఫాన్‌గా మారిన రెమాల్.. పశ్చిమబెంగాల్ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఫలితంగా.. పశ్చిమ బెంగాల్, ఒరిస్సా తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఇక.. రెమాల్ తుఫాన్ వల్ల రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే.. ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. నాగర్‌కర్నూలు జిల్లాలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. దాంతో.. నాగర్‌కర్నూలు జిల్లాలోనే ఏడుగురు మృతి చెందారు. తాడూరు శివారులో రేకుల షెడ్డు కూలి నలుగురు ప్రాణాలు కోల్పోగా.. ఇద్దరు పిడుగుపాటుకు గురయ్యారు. మరొకరు ఈదురుగాలులకు ఇటుక రాయి కారుపై ఎగిరిపడడంతో అద్దం గుచ్చుకొని చనిపోయారు. వికారాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం ప్రజల్ని భయపెట్టింది. గాలి దుమారానికి ఇంటిపైనున్న రేకులు కొట్టుకుపోయాయి. ధారూర్ మండలంలో విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో మరోసారి భారీ వర్షం పడింది. ప్రధానంగా.. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం, ఎల్బీనగర్, సరూర్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్, నాచారం, హబ్సిగూడలో వర్షం కురిసింది. కీసర, ఘట్‌కేసర్ మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. హైదరాబాద్ వనస్థలిపురంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా పెద్దపెద్ద చెట్లు కూలిపోయాయి. ఇక.. షామీర్‌పేటలో గాలి దుమారానికి చెట్టు విరిగి పడడంతో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. భారీ వర్షం, చెట్లు విరిగిపడడంతో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.అటు.. రెమాల్ తీవ్ర తుఫాన్ ప్రభావం ఏపీపై పెద్దగా లేనప్పటికీ.. పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దాంతో.. శ్రీశైలం ఆలయ ప్రాంగణంలోని రేకుల షెడ్డుల కింద ఉన్న భక్తులు పరుగులు తీశారు. ఇక.. తీవ్ర తూఫాన్ ఎఫెక్ట్‌తో సముద్రం మాత్రం అల్లకల్లోలంగా మారింది. కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో అలలు భయపెడుతున్నాయి. సుబ్బంపేట నుంచి ఎస్పీజీఎల్ వరకు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. వాహనదారులను కెరటాలు ముంచెత్తుతుండడంతో బీచ్ రోడ్డులో రాకపోకలు నిలిపివేశారు. అటు.. రెమాల్ తుఫాన్ తీరం దాటే సమయంలో సముద్రం వెంబడి అలల ఉధృతి, ఈదురు గాలులు మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ క్రమంలోనే.. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేసింది.

## తెలంగాణ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష వాయిదా పై క్లారిటీ ఇచ్చిన టీఎస్పీయస్సీ



హైదరాబాద్, మే 27: టీఎస్‌పీఎస్సీ గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షను ఎట్టి పరిస్థితుల్లో నిర్వహించి తీరుతామని, వాయిదా వేసే ప్రసక్తే లేదని టీఎస్‌పీఎస్సీ తేల్చి చెప్పింది. ఇప్పటికే పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టు స్పష్టం చేసింది. తొలుత ప్రకటించిన ప్రకారంగా జూన్ 9వ తేదీనే పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. పరీక్షకు వారం రోజుల ముందు అంటే జూన్ 1 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీఎస్పీయస్సీ అధికారులు తెలిపారు. కాగా తెలంగాణలో మొత్తం 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదలైన వెంటనే లోక్‌సభ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల ప్రక్రియ ముగుస్తున్న క్రమంలో ఖమ్మం-వరంగల్, నల్లగొండ జిల్లాల్లో గ్రాడ్యుయేట్ ఎన్నికలు వచ్చాయి. టీఎస్పీయస్సీ గ్రూప్ 1కు దరఖాస్తులు చేసుకొన్న వారిలో నిరుద్యోగులతో పాటు ఇన్ సర్వీసు ఉద్యోగులు కూడా ఉన్నారు. ప్రస్తుతం ఇన్ సర్వీస్ ఉద్యోగులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నారు. మరోవైపు నిరుద్యోగులు కూడా ఓట్ల ప్రచారంలో తలమునకలై ఉన్నందున తాము సరిగ్గా పరీక్షలకు చదవలేక పోయామంటూ, ప్రిలిమినరీ పరీక్షలను కనీసం 2 నెలలు వాయిదా వేయాలని టీఎస్‌పీఎస్సీకి గ్రూప్-1 అభ్యర్థులు విజ్ఞప్తులు చేశారు. గ్రూప్1 పరీక్ష వాయిదా కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘం అధికారుకు కూడా వినతి పత్రం అందజేశారు. దీంతో గ్రూప్ 1 పరీక్ష జరుగుతుందో.. లేదోనని అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది. తాజాగా దీనిపై స్పందించిన టీఎస్పీయస్సీ గ్రూప్ 1 పరీక్ష వాయిదా వేయబోమని, ఎట్టి పరిస్థితుల్లో నిర్వహిస్తామని క్లారిటీ ఇచ్చింది.

## కొత్తపల్లిలో మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు





గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:కొత్తపల్లిలో మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న ఆలేటి జగన్మోహన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు. హాజరైన టిఆర్ఎస్ నాయకులు జెడ్పిటిసి కుమార్ గౌడ్ ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు

## ఆలూరులోనేడే నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. టిడిపి నాయకులు.



ఆలూరు మే 27 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత నేత నందమూరి తారక రామారావు జయంతిని ఘనంగా జరుపుకొనుటకు ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు అభిమానులు అందరూ పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు కేక్ కట్ చేసి మన పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు జయంతిని ఘనంగా జరుపుకోవడం అని ఆలూరు మండల కన్వీనర్ అశోక్ తెలియజేశారు. కావున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఉప్పల్ డివిజన్ లో వర్షాకాలం ముందస్తు చర్యలు, సమస్యలు పరిష్కరించాలి





**– రెడ్డి గారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులను కలిసి విజ్ఞప్తి చేసిన ఉప్పల్ బిజెపి నాయకులు**

ఉప్పల్, మే 27 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ డివిజన్ లో ప్రజా సమస్యలను పరిష్కరించాలని వర్షాకాలం ముందస్తు చర్యలు చేపట్టాలని ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ జలమండలి అధికారులను బిజెపి నాయకులు కలిసి పలు సమస్యలను దృష్టికి తీసుకువెళ్లారు. వర్షాకాలంలో తీసుకున్న ముందోస్తు చర్యల పై,పారిశుద్ధ్య, డ్రైనేజీ,అక్రమ కట్టడాలు మంచినీటి సమస్యలు తలెత్తకుండా అవ-సరమైన చర్యలు చేపట్టాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను వర్షాకాలంలో తలెత్తే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గోరిగే కృష్ణ , ఓబీసీ మోర్చా ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ రావుల బాలక్రిష్ణ గౌడ్ ,మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మద్దెల పద్మ ,డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు దువ్వాల రమేష్ ,యువ మోర్చా డివిజన్ అధ్యక్షులు ఈదులకంటి నవీన్ గౌడ్, శాంత రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి పనులపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష





**-సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

ఉప్పల్, మే 27 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఒకవైపు కొత్త పనులకు నిధుల మంజూరు తో పాటు పాత పనులను వేగంగా సాగేలా చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం లో జరుగుతున్న పలు రకాల అభివృద్ధి పనుల తీరుపై సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షించారు. అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా చూసుకోవాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి ఈ సందర్భంగా సూచించడం జరిగింది. ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లో రూ. 27 కోట్లతో మంచి నీటి సరఫరా, ఇతర అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. చిల్కానగర్ డివిజన్ లో చిల్కానగర్ బోడుప్పల్ సరిహద్దు కాలనీలలో మురుగు సమస్య పరిష్కారానికి రూ. 1.50 కోట్లతో పనులు, ఉప్పల్ డివిజన్ లోని సెవెన్ హిల్స్ కాలనీ, పద్మావతి కాలనీ ,ఆనందనగర్, శ్రీ శ్రీ నగర్ కాలనీ ,గణేష్ నగర్, తదితర కాలనీ లో రూ. 3.98 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు త్వరితగతిలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించడంతో పాటు పండ్లను పర్యవేక్షించాలని పరమేశ్వర్ రెడ్డికి సూచించారు.

# అన్నపూర్ణ కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్







మౌలాలి, మే 27 ( వాస్తవ తెలంగాణ ): మీర్పెట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో స్థానిక సమస్యలు, ఖాళీ ప్లాట్ లో ఉన్న మినీ డంపింగ్ ను సందర్శించి చాలా రోజులుగా పేరుకుపోయిన చెత్త చెదారం తొలగింపుకు మున్సిపల్ అధికారులతో చర్చించి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ ఖాళీ ప్లాట్ లో భారీ మొత్తంలో చెత్త ఉండడం వల్ల స్థానిక ప్రజలకు ఇబ్బందికరంగాను దుర్వాసనతో కూడిన వాతావరణం అనారోగ్యాలకు కారణంగా ఏర్పడే అవకాశం లేకపోలేదని అన్నారు. అలాగే కాలనీలో చాలా రోజులుగా పేరుకుపోయిన మరియు వర్షాల కారణంగా కూడా పేరుకుపోయిన చెత్తనంత కూడా పూర్తిగా తొలగించే విధంగా అధికారులతో చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పాండాల నరసింహ గౌడ్, సెక్రెటరీ సంజయ్ నాయక్, ఆర్గనైజర్ సెక్రెటరీ రాజమల్లు, కాలనీ పెద్దలు మహిళలు కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు తహసిల్దార్ కార్యాలయంలో ఓట్లు లెక్కింపు పై అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన రిటర్నింగ్ అధికారి రాము నాయక్

ఆలూరు మే 27 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు తహసిల్దార్









కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాము నాయక్ ఆధ్వర్యంలో ఆలూరు అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థులకు ఓట్ల లెక్కింపు పై తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అభ్యర్థికి 16 మంది ఏజెంట్లు అవసరం అవుతుంది కావున ఓపిక సహనం ఉత్సాహం ఉన్న వారిని మీరు ఏ జట్లు గాని నియమించుకుంటే ఓట్లు లెక్కింపు సమయంలో త్వరితగతన అక్కడ ప్రకటించిన విషయాలను గమనించగలుగుతారు అని ఆయన అన్నారు. కావున అభ్యర్థులు మంచి వారిని ఏజెంట్లుగా నియమించుకుంటే బాగుంటుందని ఆయన అన్నారు. ఏజెంట్లు అభ్యర్థులు నాలుగవ తారీకు ఉదయం ఆరు గంటలకు ఓట్లు లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఓట్లు లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే ఏజెంట్లకు మరియు అభ్యర్థులకు అల్పాహారము భోజనం ఏర్పాట్లు కూడా అక్కడే చేయబడుతుంది కావున త్వరగా తమ తమ ఏజెంట్లను తీసుకొని రాయలసీమ యూనివర్సిటీ చేరుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఓట్లు లెక్కింపు సమయంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు సంఘటనలకు పాల్పడినట్లయితే అటువంటి వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుంది అని కూడా ఆయన అన్నారు. అనంతరం పత్తికొండ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థులు మరియు ఏజెంట్లు సహనంతో ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన అన్నారు. మొన్న జరిగిన పోలింగ్ రోజున ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా మన డివిజన్లో ముఖ్యంగా ఆలూరు నియోజకవర్గంలో పోలింగ్ జరగడం శుభ పరిణామం అన్నారు. అదేవిధంగా రేపు జరగబోయే జూన్ 4వ తారీఖు ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో కూడా ప్రశాంతతను పాటించి మన జిల్లాకు నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా ప్రతి ఒక్కరూ మసులుకోవాలని ఆయన సూచించారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అక్కడనే వారిపై కేసులు నమోదు చేసి కఠిన శిక్షను విధిస్తారని కూడా ఆయన అన్నారు. ఏజెంట్లుగా వచ్చే వారికి సెల్ ఫోన్లు గాని పెన్నులు గాని తీసుకొని రాకూడదని సూచించారు. ఓట్ల లెక్కింపు కార్యాలయం దగ్గర మూడంచెల తనిఖీలు నిర్వహించి ఏజెంట్లను అభ్యర్థులను ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి అనుమతిస్తారని కూడా ఆయన అన్నారు. కావున అధికారుల సూచనలు మేరకు ఏజెంట్లు మసులుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై ఓబులేసు, తహసిల్దార్ రజనీకాంత్ రెడ్డి, ఎన్నికల సీనియర్ సహా-యకులు బసవన్న గౌడ్, అభ్యర్థులు వీరభద్ర గౌడ్, అరగట్ల నవీన్ కిషోర్, విరుపాక్షి తనయుడు చంద్ర శేఖర్, మాదన్న, చిన్న ఈరన్న, హనుమంతు, కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# టైసర్ కొత్త వాహనాన్ని ప్రారంభించిన ఎంపీఆర్







ఉప్పల్, మే 27 ( వాస్తవ తెలంగాణ ): నూతనంగా మార్కెట్ లోకి వచ్చిన టయోటా అర్బన్ క్రూయిసర్ "టైసర్" వాహనాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఉప్పల్ లోని మోదీ టయోటా షో రూంలో సోమవారం జరిగిన వాహన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు. కార్యక్రమంలో మోడీ టొయోట ఉప్పల్ బ్రాంచ్ హెడ్ ప్రవీణ్ రెడ్డి ,సేల్స్ మేనేజర్ చంద్రశేఖర్ ,భార్గవ , లింగంపల్లి రామకృష్ణ ,కడప నర్సింగ్ ,సందీప్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,భాస్కర్ ,ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి ,నరేష్ ,నక్క శివ పాల్గొన్నారు

# పనులలో నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు : కార్పొరేటర్ బన్నాల







**-ఎలక్షన్ లో ఇచ్చిన హామీని నెరవేర్చిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కు ప్రశంసలు కురిపించిన కాలనీ సభ్యులు**

చిలుకా నగర్, మే 27( వాస్తవ తెలంగాణ ): చిల్కానగర్ డివిజన్ లోని సాయిరాం నగర్, కాలనీలో సీవరేజ్ పైప్ లైన్ పనులను సోమవారం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి హామీ దశలవారీగా తీరుస్తానని కాలనీ అసోసియేషన్ సభ్యులతో , వాటర్ వర్క్స్ ఏజీఎం సత్యనారాయణతో కలిసి జరుగుతున్న సీవరేజ్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించడం జరిగింది. ఎన్నికల కారణంగా ఆలస్యమైన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని వచ్చే వర్షాకాలం కల్లా ఎటువంటి ఇబ్బందులు ప్రజలకు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా కాంట్రాక్టర్ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు దగ్గరుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్ , బాలు , శ్యామ్ సాయిరాం నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు దుర్గాప్రసాద్, నరసింహ, వేణుగోపాల్ రెడ్డి,వర్మ , సాంబశివ శాస్త్రి,రూమి,మల ప్రసాద్, సునంద, పద్మ తదితరులు పాల్గొన్నారు.


# పనులలో నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు : కార్పొరేటర్ బన్నాల







**-ఎలక్షన్ లో ఇచ్చిన హామీని నెరవేర్చిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కు ప్రశంసలు కురిపించిన కాలనీ సభ్యులు**

చిలుకా నగర్, మే 27( వాస్తవ తెలంగాణ ): చిల్కానగర్ డివిజన్ లోని సాయిరాం నగర్, కాలనీలో సీవరేజ్ పైప్ లైన్ పనులను సోమవారం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి హామీ దశలవారీగా తీరుస్తానని కాలనీ అసోసియేషన్ సభ్యులతో , వాటర్ వర్క్స్ ఏజీఎం సత్యనారాయణతో కలిసి జరుగుతున్న సీవరేజ్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించడం జరిగింది. ఎన్నికల కారణంగా ఆలస్యమైన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని వచ్చే వర్షాకాలం కల్లా ఎటువంటి ఇబ్బందులు ప్రజలకు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా కాంట్రాక్టర్ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు దగ్గరుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్ , బాలు , శ్యామ్ సాయిరాం నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు దుర్గాప్రసాద్, నరసింహ, వేణుగోపాల్ రెడ్డి,వర్మ , సాంబశివ శాస్త్రి,రూమి,మల ప్రసాద్, సునంద, పద్మ తదితరులు పాల్గొన్నారు.


# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



ఉప్పల్, మే 27( వాస్తవ తెలంగాణ ): శాఖపరమైన మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఈనెల 28వ తేదీ మంగళవారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరకు అంతరాయం కలుగుతున్నట్లు ఉప్పల్ విద్యుత్ శాఖ సెక్షన్ ఏఈ ఎన్ నిఖిల్ ఒక ప్రకటనలో తెలిపారు. సి డి ఎఫ్ డి ఫీడర్ 33/11 కేవీ ఉప్పల్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ సమయంలో జిహెచ్ఎంసి ఆఫీస్ డి ఎం హెచ్ ఓ ఎస్ ఈ టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ కార్యాలయం ఉప్పల్ పోలీస్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. 11 కెవి బోడుప్పల్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. ఆ సమయంలో ఉప్పల్ మెయిన్ రోడ్ సాయిరాం నగర్ డిఎక్స్ హాస్పిటల్ లైన్ ఓల్డ్ భరత్ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ నిఖిల్ విజ్ఞప్తి చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో లక్ష్మమ్మ స్మారక విద్యా నిలయం

మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: లక్ష్మమ్మ స్మారక విద్యా నిలయం హై స్కూల్ మేడ్చల్ ఒకప్పుడు నేను ఇదే పాఠశాలలో చదువు కున్నాము. అందుకు నా ఉపాధ్యాయుల పాత్ర కీలకమని విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎన్నటికీ మరువనని పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని, భవిష్యత్తులో కూడా సాయిశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చాము. ప్రతిఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకమని,ఆట పాటలు, చిల్లర పనులు కష్టం సుఖం ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండీ సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమేనని, అందరి కన్నా మన జీవితంలో చెరగని ముద్ర వేసేది పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులు..వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరుపు రానివి అని పేర్కొన్నారు. అందులోభాగంగా 2004-05 విద్యార్థి విద్యార్థినిలు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనీ



అందరూ వారి వారి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 19 సంవత్సరాల తరువాత కలుసుకోవడం విశేషం.

## చేగుంటలో ఐడి కార్డులు పంపిణీ చేగుంట

వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్: మత్స్య శాఖ ద్వారా మత్స్యకారులు మరియు, మత్స్య కృషి వలల ద్వారా చేపల ఉత్పత్తిని పెంచి మరియు దేశ స్థూల జాతీయోత్పత్తి పెంచి దేశ ఆర్థిక



అభివృద్ధిని బీపెంపొందించాలానే ఉద్దేశ్యముతో 18 సంవత్సరాలు నిండిన పురుషులు ,మత్స్యకారులకు మత్స్యశాఖ ద్వారా సభ్యత్వము ఇవ్వబడును. దీనిలో భాగంగా మెదక్ జిల్లా చేగుంటలో ,మత్స్య ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘములలో, 31మంది సభ్యులు కలరు.ఇందులో మత్స్య పారిశ్రామిక సహకార సంఘములలో సభ్యులకు,నూతనంగా వారి యొక్కఐడి కార్డులనుకాలను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా,చేగుంట మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు చిటబోయిన రఘుపతి, అమాలీ సంఘ మాజీ అధ్యక్షుడు సోమ వెంకటేష్,సోమ ప్రవీణ్,డైరెక్టర్ చింతాల సిద్ధిరాములు,మరియు డైరెక్టర్లు కార్యకవర్గ-సభ్యులుపాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ //ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ, రవాణా, తేమశాతం లాంటి పనులను పరిశీలించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఆయన నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. తేమశాతం పరిశీలన, ట్యాబ్ ఎంట్రీ, రవాణా లాంటి సిబ్బంది పనితీరు పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకం వేసిన వడ్లను వెంటనే తరలించాలని డబ్బులు రైతుల ఖాతాలో జమ అయ్యేవిధంగా చూడాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సిసి ప్రవీణ, సీఏ మహేశ్వరి, కమిటీ మెంబర్లు, రైతులు పాల్గొన్నారు



## శ్రీ శ్రీ భద్రకాళి వీరభద్రుని జాతరలో ఎడ్లబండ్ల ఊరేగింపు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని టేక్మాల్ మండలం బోడుముడపల్లి గ్రామంలో శ్రీ శ్రీ భద్రకాళి వీరభద్రుని, జాతర సందర్భంగా ఎడ్లబండ్లతో గుడి చుట్టూ ప్రదక్షిణలు చేయించారు బొడుమటపల్లి విలేజ్ లో ప్రతి సంవత్సరం భద్రకాళి సమేత వీరభద్రుని కళ్యాణోత్సవం జరుపుకుంటారు శనివారం రోజున బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం రోజున బోనాల ఊరేగింపు ఘనంగా జరిగింది. తదుపరి సోమవారం రోజున ఎట్లా వండ్లతో గుడి చుట్టూ ప్రదర్శనలతో డప్పు చప్పులతో ఊరంతా ఊరేగింపు చేశారు. పండగ వాతావరణం లో చుట్టుముట్టు గ్రామ ప్రజలు ఎడ్ల పనులను చూడటం జరిగినది. నేడు అనగా మంగళవారం రోజున కుస్తీ పోటీలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## భవాని మందిరంలో పూర్వాషాడ నక్షత్ర వేడుకలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతిని:సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని భవాని భవనేశ్వరి దేవాలయంలో పూర్వాషాడ నక్షత్ర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు దేవాలయ అర్చకులు పవన్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ భవాని భువనేశ్వరి అమ్మవారికి చేతో షష్టి పూజ కార్యక్రమాలు జరిపించారు. మహిళలకు సామూహిక కుంకుమార్చన నిర్వహించి, లలిత సహస్ర పారాయణం చదివించారు. అనంతరం దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులందరూ చాలా సంఖ్యలో పాల్గొని పూర్వాషాడ నక్షత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారని పవన్ కుమార్ శర్మ ప్రశంసించారు.



## విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ఆ సంగారెడ్డి జిల్లాలో విత్తనాల కొనుగోలు లో జాగ్రత్తలు తీసుకోవాలి అని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింగరావు అన్నారు. మునిపని మండలం పోల్కంపల్లి గ్రామంలో రైతులతో సోమవారం సమావేశం నిర్వహించారు అధికృత డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. వీటిని కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రాసి తీసుకోవాలని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్న షావులను ఫిల్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రైతులకు మేలురకమైన విత్తనాలు అందించడం కోసమే ఈ సమావేశాలు ఏర్పాటు చేసింటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ రైతులు అందరూ పాల్గొన్నారు .

## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న షేక్ షకీల



గూడూరు, వాస్తవ తెలంగాణ : గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న షకీలా తిరుపతి జిల్లా గూడూరు పట్టణం

సాదుపేటకు చెందిన లేట్ యూసఫ్ భాష, రహమతున్నీసా ల ద్వితీయ పుత్రిక షేక్ షకీల రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా తన పరిశోధనకు గాను డాక్టరేట్ను విక్రమ సింహపురి యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకలలో ఉపకులపతి ఆచార్య జీఎం సుందరవల్లి సమక్షంలో అందుకున్నారు ఆచార్య సిహెచ్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆరోగ్య భీమా పథకాలపై అవగాహన వినియోగం పబ్లిక్ ప్రైవేట్ భీమా సంస్థలలో ఎలా ఉంది అనే అంశంపై పరిశోధనలు పూర్తి చేశారు ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న షకీలా ను ఎం.ఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మగ్ధూమ్,అమ్మ,అక్క మరియు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మై ఆటో ఇస్ సేఫ్, కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ ప్రారంభించిన ఎస్పీ.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో మై ఆటో ఇస్ సేఫ్, కార్యక్రమాన్ని ఎస్పీ రూపేష్ సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రయాణించే వారి సంఖ్య ఎక్కువ ఉన్నందున వారి సౌకర్యం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఆటోలో ఎక్కిన వారికి ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే అందులో ఉన్న సంబంధిత అధికారులకు కాల్ చేస్తే తమకు సమాచారం అందుతుందని చెప్పారు. అలాగే మోసాలకు పాల్పడుతున్నటువంటి ఆటోలను మిస్ గైడెన్స్ చేసేవారికి ఆటోలోనే పోలీస్ నెంబర్ ఉంటుందని ఆ కాలుకు మీరు వెంటనే ఫోన్ చేసినట్లయితే మీకు అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్కు సమాచారం చేరుతుందని తెలిపారు. మీరు ఆటోలో ఎక్కగానే ఆటోలు ముందుకు నెంబర్ ఉంటుంది దాన్ని స్కాన్ చేసుకొని ఉంచుకోవాలి ఎలాంటి ఇబ్బందులు




వచ్చినా ఆ యొక్క కాల్కు నెంబర్ చేయాలని తెలిపారు.

## భవాని మందిరంలో పూర్వాషాడ నక్షత్ర వేడుకలు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతిని : సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని భవాని భవనేశ్వరి దేవాలయంలో పూర్వాషాడ నక్షత్ర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు దేవాలయ అర్చకులు పవన్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ భవాని భువనేశ్వరి అమ్మవారికి చేతో షష్టి పూజ కార్యక్రమాలు జరిపించారు. మహిళలకు సామూహిక కుంకుమార్చన నిర్వహించి, లలిత సహస్ర పారాయణం చదివించారు. అనంతరం దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులందరూ చాలా సంఖ్యలో పాల్గొని పూర్వాషాడ నక్షత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారని పవన్ కుమార్ శర్మ ప్రశంసించారు.

## మధ్యప్రదేశ్ సీఎం నీ కలిసిన: రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ శనివారం రోజున హైదరాబాద్ లోని కాకతీయ హోటల్ లో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నీ మర్యాదపూర్వకంగా కలిసి వారికీ పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించరు అనంతరం వారితో పలు అంశాలపై చర్చించి మాట్లాడరు అని నత్తి మల్లేష్ తెలిపారు



## అనుమతులు లేకుండా నిర్మిస్తున్న కెమికల్ పరిశ్రమపై చర్యలు తీసుకోండి అశోక్ సాదుల



శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్: శివ్వంపేట మండలంలోని ఉ సిరికపల్లి గ్రామంలో ఇటీవలే నూతనంగా నిర్మిస్తున్న “ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్” సర్వే నెంబర్లు 273 %డ% 274 లో గల ఫార్మా కంపెనీకి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల శివ్వంపేట మండల ఎమ్మార్వో శ్రీనివాస చారి, ఎంపీడీవో నాగేశ్వర్, ఎస్ఐ మహిపాల్ రెడ్డి , ఎంపీఓ తిరుపతి రెడ్డి , ఆ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ కెమికల్ పరిశ్రమకు గ్రామపంచాయతీ నుండి అలాగే హెచ్ఎండిఏ నుండి గాని ఏ ఇతర శాఖల నుండి సరైన అనుమతులు లేకుండా నిర్మించడం జరుగుతుంది. ఈ కెమికల్ పరిశ్రమ గనుక మా గ్రామంలో నిర్మించినట్లయితే దాని నుండి వెలువడే కలుషితమైన గాలి, నీరు వలన పర్యావరణం కాలుష్యం ఏర్పడి గ్రామంలోని ప్రజలు మరియు పశువులు అనారోగ్యం పాలయ్యే అవకాశాలున్నాయి. అలాగే చుట్టుపక్కల ఉన్న పంట పొలాలు దెబ్బతింటాయని ఆయన తెలియజేయడం జరిగింది. కాబట్టి అధికారులు వెంటనే స్పందించి ఆ కంపెనీ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకొని ఆ కంపెనీని బంద్ చేయించగలరని కోరడం జరిగింది.

## మై ఆటో ఇస్ సేఫ్, కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ ప్రారంభించిన ఎస్పీ.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో మై ఆటో ఇస్ సేఫ్, కార్యక్రమాన్ని ఎస్పీ రూపేష్ సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రయాణించే వారి సంఖ్య ఎక్కువ ఉన్నందున వారి సౌకర్యం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఆటోలో ఎక్కిన వారికి ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే అందులో ఉన్న సంబంధిత అధికారులకు కాల్ చేస్తే తమకు సమాచారం అందుతుందని చెపా-ఏరు. అలాగే మోసాలకు పాల్పడుతున్నటువంటి ఆటోలను మిస్ గైడెన్స్ చేసేవారికి ఆటోలోనే పోలీస్ నెంబర్ ఉంటుందని ఆ కాలుకు మీరు వెంటనే ఫోన్ చేసినట్లయితే మీకు అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్కు సమాచారం చేరుతుందని తెలిపారు. మీరు ఆటోలో ఎక్కగానే ఆటోలు ముందుకు నెంబర్ ఉంటుంది దాన్ని స్కాన్ చేసుకొని ఉ




ంచుకోవాలి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఆ యొక్క కాల్కు నెంబర్ చేయాలని తెలిపారు.

## గుమ్మడిదల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ :సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల నూతన ప్రెస్ కమిటీని సోమవారం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా నవతెలంగాణ రిపోర్టర్ రవీందర్ ను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా యాదగిరిని ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కమిటీ అభివృద్ధి కోసం నిరంతరం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నర్సింగ్ సాగర్, రామకృష్ణ, జీవరత్నం, శ్రీనివాస్ రెడ్డి, సత్యం, శ్రీకాంత్, నరేందర్ రెడ్డి, ఐలేష్ ,భాను చందర్, సన్నీ రాజ్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్లో పిసిసి పదవి ఎవరైనా అడగొచ్చు.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :కాంగ్రెస్ పార్టీలో పిసిసి పదవి ఎవరైనా అడగొచ్చు అని ఆ స్వేచ్ఛ ఉందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఆస్తులను పోగు చేస్తే మోడీ దారా దత్తం చేస్తారని ఆరోపించారు. మోడీ 10 ఏళ్లలో ఒక ప్రాజెక్టు కట్టారా అని ప్రశ్నించారు. ఆయనకు విదేశాలు తిరగడమే తప్ప కులమతాలలో చిచ్చు పెట్టడం మరొక పనిలేదని ఆయన తెలిపారు. తెలంగాణలో ఆయన మంచి పని చేసింది చెప్పాలని తెలిపారు.

# జ్ఞాపకాలను పంచుకున్న పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట మునిపంపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2005-2006 పదవతరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం స్థానిక పాఠశాలలో ఘనంగా జరిగింది.పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులను సన్మానం చేసి గౌరవించడం జరిగింది.విద్యార్థులు గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పూర్వ ప్రధానోపాధ్యాయులు కాచం వెంకటయ్య అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను విద్యార్థులు ఎప్పటికీ మరచిపోవద్దన్నారు. విద్యార్థి దశలో జరిగిన లోపాలను మీ పిల్లలకు ఎదురవ్వకుండా చూడాలని సమాజ మార్పుకు అందరూ దోహద పడాలన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలన్నారు.విద్యార్థులు,ఉపాధ్యాయులు ఆటా పాటలతో సంతోషంగా జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. ఇటీవల మరణించిన పూర్వ ప్రధానోపాధ్యాయులు రవిందర్ కుపూర్వ విద్యార్థి ఖలీల్ కు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఉపాధ్యాయులు తిరుమల రెడ్డి, పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు రవిందర్, వెంకట



స్వామి, రఘువీర్ సింగ్, వెంకట్ రెడ్డి, కవిత, శంబులింగం, సత్యబాబు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట నల్లగొండ- ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా రామన్నపేట మండలం కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 226 పోలింగ్ బూత్ లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఓటు వినియోగించుకున్న వారిలో కొండ మాలతి మల్లేశం గౌడ్ ఉన్నారు.



# అన్ని ప్రైవేట్ స్కూళ్ళలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని అమలు చేయాలి



**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**

సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి గారికి కెవిపిఎస్ వినతి సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 27 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :బెస్ట్ అవైలబుల్ స్కూల్లో సంఖ్యను స్కూలు సంఖ్యను తగ్గించడం విరమించుకోవాలని, అన్ని ప్రైవేటు స్కూళ్లలో బెస్ట్ అవైలబుల్ పథకాన్ని అమలు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు ఈరోజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూళ్లలో బెస్ట్ అవైలబుల్ పథకాన్ని అమలు చేయాలని సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ప్రైవేట్ స్కూళ్ళలో సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం ద్వారా ప్రతి సంవత్సరం ఒకటో తరగతి మరియు ఐదవ తరగతిలో ప్రవేశాలు తీసుకుంటున్నారని అన్నారు జిల్లాలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ సంఖ్యను తగ్గింది దానికి అనుగుణంగా సీట్ల సంఖ్య తగ్గుతుంది. దీంతో నిరుపేద ఎస్సీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం తక్కువ ఫీజు ఇస్తున్నదని సాకుతో ప్రవేట్ విద్యాసంస్థల యజమానులు బెస్ట్ అవైలబుల్ పథకం అమలుకు అంగీకరించడం లేదు. ఇది సరైనది కాదు. ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ సహాయ సహకారాలతోనే నడుస్తున్నాయి కానీ అటువంటి అప్పుడు పేద ఎస్సీ విద్యార్థులకు సదువుకోవడానికి ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని ఎందుకు అమలు చేయ-ఎవు అన్నారు.ప్రభుత్వం తెచ్చినా ఈ పథకాన్ని ప్రవేట్ విద్యాసంస్థలు అమలు చేయకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించడం సరైనవి కాదు.. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని అన్ని ప్రైవేటు స్కూళ్లలో అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని నిరుపేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బి ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్, నాయకులు శ్రీకాంత్, భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

# దళితుడి ఇంటిపై దాడి చేసి కొట్టి చంపేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి



**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 27 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ : కోహీర్ మండలం బడంపేట్ గ్రామానికి చెందిన దళిత యువకుడు బేగరి రాజేష్ అదే గ్రామం అగ్రకులానికి చెందిన అమ్మాయిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడనే సాకుతో కొంతమంది అగ్రకులానికి చెందిన వాళ్లు దళితుడి ఇంటిపై దాడి చేసి యువకుడి తల్లిదండ్రులను అత్యంత కిరాతకంగా కొడితే తీవ్రంగా గాయాల పాలై హాస్పిటల్ లో చికిత్స పొందుతూ యువకుడి తండ్రి బేగరి నర్సింలు మృతిచెందారు.. ఈ దారుణమైన ఘటన పట్ల కెవిపిఎస్ తీవ్రంగా ఖండిస్తుంది అని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు ఈ రోజు సంగారెడ్డిలోని కెవిపిఎస్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రేమించి పెళ్లి చేసుకుంటే దాడులు చేస్తారా...? చంపేస్తారా...? అని అన్నారు ఇతరులు మైనరు అయి ఉండి అవగాహన లేక ఈ నెల నాలుగో తేదీన పెళ్లి చేసుకున్నారు.. అమ్మాయి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేయడంతో వారిని పోలీస్ స్టేషన్ పిలిపించి అమ్మాయిని వారి తల్లిదండ్రుల ఇంటికి అబ్బాయిని అరెస్ట్ చేసి జైలుకు పంపినారు కులాంతర వివాహం చేసుకున్నారని సాకుతో దళిత యువకుడు ఇంటిపై ఈనెల 17వ తేదీన గ్రామంలోని కొంతమంది అగ్రకుల పెత్తందారులు దాడి చేసి తల్లిదండ్రులను తీవ్రంగా కొట్టిన్నారు దెబ్బలు తట్టుకోలేక స్పృహ కోల్పోవడం తో ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం చనిపోవడం జరిగిందని అత్యంత హేయమైన చర్యని అన్నారు దళితుడి ఇంటిపై దాడి చేసి తీవ్రంగా కొట్టి చంపేసిన వారందరి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, అటెంప్ట్ మర్డర్ కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుందన్నారు.. బాధిత దళిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పెద్ద ఎత్తున అందరూ చేపడతామని హెచ్చరించారు ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్ జిల్లా సహాయ కార్యదర్శి బి ప్రవీణ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ శ్రీకాంత్ నాయకులు శ్రీహరి మల్లేశం భీమ్రావు తదితరులు

# ఓటింగ్ సరళిని పరిశీలించిన రాయల నాగేశ్వరరావు దుర్గాప్రసాద్

కూసుమంచి వాస్తవ తెలంగాణ: పోలింగ్ కేంద్రాల సమీపంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ శిబిరాన్ని సందర్శించిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాల సమీపంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ శిబిరాన్ని



# తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలవడం ఖాయం

**: ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్.**

తిరుమలాయపాలెం: ఖమ్మం నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలవబోతున్నడనీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ అన్నారు. మండలంలోనీ ప్రభుత్వ పాఠశాలలోనీ పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతు పట్టభద్రులు ఉదయమే పోలింగ్ కేంద్రము వద్ద భారీ సంఖ్యలో చేరుకోనీ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోన్నారనీ, తిన్మార్ మల్లన్న ఎమ్మెల్సి ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలవబోతున్నడనీ, రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారీ నాయకత్వంలో ప్రతీష్టంగా జరిగే ఈ ఎమ్మెల్సి ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటుకే గెలవడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్,చిమ్లా నాయక్,గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజల కార్యక్రమంలో ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 27 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో కల్హేర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో గల దుర్గామాత ఆలయంలో కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి నిర్వహించిన పూజా కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదలు స్వీకరించారు.అనంతరం శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ నరసింహారెడ్డి,జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్,%జుఖుఎం% చైర్మన్ కృష్ణ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, విజయేందర్ రెడ్డి గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు తదితరులు ఉన్నారు.

# తల్లీ కుమారుల అదృశ్యం

ఎల్బీనగర్ మే 26 సుధీనం న్యూస్ :ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో సహా అదృశ్యమైన సంఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సరూర్‌నగర్ వెంకటేశ్వర కాలనీకి చెందిన కామ సరిత (43) తన కుమారులైన మృదుల్(12), తరుణ్(9)లతో ఈనెల 22వ తేదీన ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. సరిత, ఆమె కుమారుల కోసం కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యమైన సరిత, ఆమె కుమారుల ఆచూకీ తెలిసిన వారు సరూర్‌నగర్ పోలీసు స్టేషన్ నెం. 8712662355లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ తో పేదలకు లబ్ధి: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ జైపూరికాలనీకి చెందిన అరవింద్ కుమార్ వెన్నుముక సమస్యతో బాధపడుతున్నారు. అరవింద్ కుమార్ ఆర్థిక పరిస్థితి బాగాలేదు. దీంతో వారి కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సదరు ఆపరేషన్ కు కావల్సిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేశారు. అందుకు గాను రూ. 1.50లక్షల ఎల్.ఓ.సీ. చెక్కు మంజూరైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి దోహదపడుతుందని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదని తెలిపారు. పేద ప్రజలు నాణ్యమైన, అధునాతన వైద్య సేవలను పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బాధితుని తల్లి ప్రసన్నరాణి, బీఆర్ఎస్ నాయకులు రాకేష్ ఠాగూర్ పాల్గొన్నారు.

# మానూర్ లో మహిళా శక్తి కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన డి.ఆర్.డి.ఓ జంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 27 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో మానూర్ సమాఖ్య కార్యాలయంలో సోమవారం %ూణణ% డి.ఆర్.డి.ఓ జంగారెడ్డి మరియు %ఇూవీ% జయరీ సమక్షంలో మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం %ూణణ% డి.ఆర్.డి.ఓ జంగారెడ్డి మాట్లాడుతూ... మండలం పరిధిలో ప్రతి మహిళ ఈ మహిళా శక్తి కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ఏపీఎం వంశీకృష్ణ, మండల సీసీలు సంగయ్య, రాములు, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలతో పూజలు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 27 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి సోమవారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి మరియు ఆలయ అర్చకులు సిద్ధు స్వామి అమ్మవారికి ప్రత్యేక అభిషేకంతో పట్టువస్త్రాలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి మాట్లాడుతూ. జిల్లాలో అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి మొక్కులు చాలా ప్రాముఖ్యత చెందినవి ఆలాగే భక్తుల కోరికలు తీర్చే గల శక్తిగల అమ్మవారి అని

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028